క్లుప్తంగా

వెండి కిరీటం వితరణ



వెండి కిరీటాన్ని వితరణ చేస్తున్న మన్మథరావు దంపతులు

నరసన్నపేట: స్థానిక పెద్దపేట రోడ్డులో గల సూర్యనారాయణ ఆలయానికి 450 గ్రాముల వెండి కిరీటాన్ని డోల మన్మథరావు దంపతులు వారి కుమారుడు పుట్టిరోజు సందర్భంగా వితరణ చేశారు. ఈ మేరకు ఆదివారం అర్చకుడు కృష్ణబాబుకు వెండి కిరీటాన్ని అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి కిరీటాన్ని సూర్యనారాయణ స్వామికి అలంకరించారు.

ఏపీఎంగా బాబూరావు



ఏపీఎంను అభినందిస్తున్న దృశ్యం

బూర్జ: స్థానిక వెలుగుశాఖ ఏపీఎంగా పి.బాబూరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటివరకు శ్రీకాకుళం డీఆర్‌డీఏ కార్యాలయంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన కె.రాము కోటబొమ్మాళి మండల ఏపీఎంగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీఎం బాబూరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. రుణాలు రికవరీ, బ్యాంకు లింకేజీ, మొండి బకాయిలు వసూలుకు కృషి చేస్తామన్నారు.


గురునాథరావు మృతికి సంతాపం



గురునాథరావు (ఫైల్)

ఆమదాలవలస రూరల్: మండలంలో ఫీర్‌సాహెబ్‌పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంట్రాక్టర్ కూన గురునాథరావు (87) ఆదివారం అనారోగ్యంతో మృతచెందారు. ఈయన జిల్లాలో ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ వంటి శాఖల్లో 1954 నుంచి 2000 వరకు కాంట్రాక్టర్ పనులు చేశారు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ మంచి పేరు సాధించుకున్నారు. సీనియర్ కాంట్రాక్టర్‌గా జిల్లాలోనే గుర్తింపు చెందిన గురునాథరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలియజేశారు.

గోదారంగనాథునికి పుష్పాభిషేకం



పుష్పాలంకరణలో గోదారంగనాథ స్వామి

నరసన్నపేట: స్థానిక గీతా మందిరంలో ధనుర్మాసం సందర్భంగా గోదారంగనాథ స్వామికి ఆదివారం పుష్పాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఔదార్యం



గొర్లె రోజాకు ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన భగత్‌సింగ్ చారటబుల్ ట్రస్టు సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా ఓ నిరుపేద కుటుంబానికి భరోసా ఇచ్చారు. మహేర్తాపురం కాలనీకి చెందిన గొర్లె రోజా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆ కుటుంబానికి ట్రస్టు సభ్యులు ప్రతీ నెల రూ.1000 పింఛన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మొదటి నెల పింఛన్‌ను ఆదివారం అందజేశారు. ఈ విధంగా పలు గ్రామాల్లోని పది మంది నిరుపేద కటుంబాలకు ప్రతి నెలా రూ.వేయి చొప్పున్న అందజేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.

ఉత్తరాంధ్ర క్రికెట్ పోటీలు ప్రారంభం

పొందూరు: పొందూరుకు చెందిన ఎన్ని జగదీష్, గోరు మోహన్‌ల జ్ఞాపకార్థం శ్రీరామనగర్ కాలనీ మైదానంలో కళామందిర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం తండ్యాం వైఎస్సార్‌సీపీ నాయకులు వడగా మోహనరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాకు చెందిన 45 జట్లు పాల్గొన్నాయి. మొదటి రోజు దళ్లవలసపై నరసాపురం, పొందూరుపై సిరిపురం, గుర్రాల పాలెంపై ఆర్‌సీహెచ్ అగ్రహారం గెలుపొందాయి.



ఆమదాలవలస: స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు



పోలాకి: మబగాంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పాతపట్నం: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు

శుభాకాంక్షల వెల్లువ

- నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు

నూతన సంవత్సర వేడుకలను ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆమదాలవలస పట్టణంలోని స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు, అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అలాగే నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలంలోని మబగాం గ్రామంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కేక్ కట్‌చేశారు. పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహంచారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులకు అధికారులు, ఉద్యోగులు, పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: ఎంపీపీ ఆరంగి మురళికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, ఉద్యోగులు



ఎల్.ఎన్.పేట: ఎంపీపీ జ్యోతిలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న విద్యాశాఖ సిబ్బంది



ఆమదాలవలస రూరల్: మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అధికారులు



పాతపట్నం: నీలమణి దుర్గ ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



బూర్జ: ఎంపీపీ కర్నేన దీపకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సారవకోట: కుమ్మరిగుంటలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



కొత్తూరు: గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ



జలుమూరు: రెవెన్యూ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ బి.సత్యం, సిబ్బంది



పొందూరు: జెడ్పీటీసీ లోలుగు కాంతారావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, ఉద్యోగులు

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎల్.ఎన్.పేట: యూటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి

ఎల్.ఎన్.పేట: మండల యూటీఎఫ్‌శాఖ క్యాలండర్, డైరీలను ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి ఆదివారం తన క్యాంప్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఉపాధ్యాయల ఐక్యతకు, వారి సమస్యలను సాధించుకునేందుకు యూటీఎఫ్ శాఖ ఎంతో కీలకంగా పనిచేస్తుందన్నారు. 2023లో ఉపాధ్యాయల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, యూటీఎఫ్‌శాఖ నాయకులు జి.శ్రీరామచంద్రమూర్తి, ఎం.కె.మిశ్రో, జయరాం, ఎస్.ఢిల్లేశ్వరరావు, ఎన్.రామారావు, ఎం. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బంది ఆధ్వర్యంలో..

ఎల్.ఎన్.పేట తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ సిబ్బంది క్యాలండర్‌ను ఉప తహసీల్దారు రశీద్ ఆహ్మద్ ఆదివారం ఆవిష్కరించారు. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

కృపామందిరంలో..

సరుబుజ్జిలి: మండలంకేంద్రంలో గల కృపామందిరంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ కూటికుప్పల కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ముందుడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మ్యారేజ్ జిల్లా రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: సర్వేయర్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్న ఉప తహసీల్దార్ రశీద్ ఆహ్మద్



సరుబుజ్జిలి: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ కృష్ణప్రసాదు

పింఛన్ల పండగ

పింఛన్ మొత్తం పెరగడంతో అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు వెలిసింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అప్పటివరకున్న రూ.రెండు వేల పింఛన్‌ను రూ.మూడు వేల వరకు పెంచుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటికే రెండు విడతల్లో రూ.500 పెంచారు. తాజాగా మరో రూ.250 పెంచడంతో పింఛన్ మొత్తం రూ.2,750 అయింది. దివ్యాంగులకు ఇప్పటికే రూ.3 వేల పింఛన్ ఇస్తుండగా.. వితంతువు, వృద్ధాప్య పింఛన్‌ను పెంచారు. ఆదివారం ఉదయం వాడవాడాలా పింఛన్ల పంపిణీ చేపట్టారు. సంక్రాంతి ముందే వచ్చిందని లబ్ధిదారులు ఆనందంగా తెలియజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: దువ్వారి వీధిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మండల కేంద్రంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పడాల కృష్ణవేణి



పోలాకి: మండలం కేంద్రంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు



ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం పునరవావస కాలనీలో పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



నరసన్నపేట: పురుషోత్తం నగర్ కాలనీలో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బూరల్లి శంకర్

ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం



నరసన్నపేట: వేంకటేశ్వరాలయంలో స్వామి వారిని అలంకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్న అర్చకులు

నరసన్నపేట: ధనుర్మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి (సోమవారం)కి ఎంతో పవిత్రత ఉంది. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలకు ఆదివారం సర్వం సిద్ధం చేశారు. నరసన్నపేటలోని వేంకటేశ్వరాలయంలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ఈఓ శివకేశరావు మాట్లాడుతూ వేకువజాము 3 గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. సత్యవరంలో మారుతీ బ్రాహ్మణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే దేవాది, మాకివలసల్లో కూడా రామాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.

నేడు ఉత్తర ద్వారదర్శనం

సరుబుజ్జిలి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రొట్టవలస వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మావుడూరి సుబ్రహ్మణ్య శర్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అనంతరం 108 ఘటాలతో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పురుషోత్తపురంలో నగర సంకీర్తన



నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో రావివలస సర్పంచ్ వండాన కృష్ణ ఆధ్వర్యంలో ధనుర్మాస నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. భజన కమిటీ సభ్యులు బి.మల్లేశ్వరరావు, ఈశ్వరరావు నేతృత్వంలో గ్రామ పురవీధుల్లో శ్రీరామచంద్ర స్వామివారి చిత్రపటం పట్టుకుని హరినామ సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ధనుర్మాస భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ చోరీ

పొందూరు: స్థానిక మేజరు పంచాయతీకి సంబంధించిన వాటర్ ట్యాంకర్ కనిపించకపోవడంపై పంచాయతీ ఈఓ ఎస్.రమేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినవారిలో కె.గోవిందరావుతోపాటు పలువురు ఉన్నారు.